RS MEDIA
నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక
TGTEL/25/A3190
ప్రచురణ : రంగారెడ్డి | సంపుటి :1 | సంచిక: 136 | ఎడిటర్ : పాలగొని అలివేలు | గురువారం 11 జూన్ 2026 | పేజీలు:08 | వెల 2/




## మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి
# వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యం



**- సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ: చంద్రబాబు ప్రశంసలు**

**-న్యూఢిల్లీలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు**

**-సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి మోదీ సరైన నాయకుడని వ్యాఖ్య**

**-అధికారం కోసం కాకుండా, దేశ ప్రయోజనాల కోసమే ఎన్డీయే ఏర్పడిందని స్పష్టం**

**-ప్రపంచ సవాళ్ల మధ్య కూడా దేశ ఆర్థిక వ్యవస్థకు మోదీ స్థిరత్వం తెచ్చారని ప్రశంస**

న్యూఢిల్లీలో బుధవారం జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "సరైన సమయంలో, సరైన స్థానంలో దేశానికి లభించిన సరైన నాయకుడు నరేంద్ర మోదీ" అని చంద్రబాబు అభివర్ణించారు. ప్రధానిగా మోదీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయనకు కృతజ్ఞతా తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రధాని మోదీ ఎల్లప్పుడూ 'నేషన్ ఫస్ట్' అనే నినాదంతో పనిచేస్తారని చంద్రబాబు కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఆర్థిక మందగమనం వంటి అనేక సవాళు ఎదురవుతున్నప్పటికీ, మోదీ తన సమర్థవంతమైన పాలనతో దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని చేకూర్చారని గుర్తుచేశారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే భారత్‌లో ద్రవ్యోల్బణం అదుపులో ఉందని తెలిపారు. మోదీ ఎన్నడూ అలసిపోరని, నిత్యం ఉత్సాహంగా ఉంటూ అందరిలోనూ స్ఫూర్తిని నింపుతారని ప్రశంసించారు.

సాధారణంగా రాజకీయ కూటములు ఎన్నికల కోసమే ఏర్పడతాయని, కానీ ఎన్డీయే మాత్రం దేశం కోసం ఆవిర్భవించిన కూటమి అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం అధికారం కోసం కాకుండా దేశ ప్రయోజనాల పరమావధిగా ఎన్డీయే ప్రయాణం సాగుతోందని, వివిధ రాష్ట్రాల్లో ఈ కూటమి సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలోనే 2047 నాటికి 'వికసిత్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందన్న ధీమా వ్యక్తం చేశారు. ప్రతి భారతీయుడి మనోభావాలను అర్థం చేసుకున్న గొప్ప నేత మోదీ అని, ఆయన నేతృత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు.

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి

**-ప్రధానిగా నెహ్రూ రికార్డును మోదీ బద్దలు కొట్టారన్న బండి సంజయ్**

**-అత్యధిక కాలం ప్రధానిగా మోదీ పేరు లిఖించబడిందని హర్షం**

**-మీనాక్షి నటరాజన్ వ్యవహారం ఎన్నికల కమిషన్ పరిధిలోనిదని వ్యాఖ్య**



**భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన అరుదైన రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని హర్షం వ్యక్తం చేశారు**'రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. ఆయన తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్ఠలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా కేంద్ర ఎన్నికల కమిషన్ (జుజ×) పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు

## ఉత్తర-దక్షిణ విభజన వాదం
# దేశానికి ప్రమాదకరం

ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులు దేశ సమగ్రతకు అత్యంత ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇలాంటి విభజనవాద ధోరణులు దేశ శ్రేయస్సుకు ఏమాత్రం శ్రేయస్కరం కావని ఆయన స్పష్టం చేశారు. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఎన్నడూ వ్యతిరేకించలేదని, కేవలం విభజన జరిగిన అశాస్త్రీయ విధానాన్ని మాత్రమే తప్పుబట్టానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

తొలిసారిగా ఆయన ఢిల్లీలో ఏఎన్ఐ వార్తాసంస్థ ఎడిటర్ స్మితా ప్రకాశ్‌తో నిర్వహించిన పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజకీయాలు, పరిపాలన, వ్యక్తిగత అంశాలతో పాటు పలు జాతీయ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు.

సుమారు 84 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూలో పవన్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులు ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతంతో పోల్చి ప్రజల మధ్య వైషమ్యాలు పెంచడం సరికాదన్నారు. గతంలో కొందరు నేతలు తనను హైదరాబాద్ రావొద్దని అన్నారని గుర్తుచేస్తూ, అదే తర్కాన్ని పాటిస్తే రాహుల్ గాంధీ వంటి జాతీయ నాయకులను కూడా కొన్ని ప్రాంతాలకు వెళ్లవద్దని చెప్పాల్సి ఉంటుందని, ఇటువంటి సంకుచిత రాజకీయాలు దేశానికి తగవని హితవు పలికారు. 570కి పైగా సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని పటిష్టం చేసిన చరిత్రను స్మరిస్తూ, విభజనవాదం దేశ ఐక్యతకు గొడ్డలిపెట్టు అని ఆయన అభిప్రాయపడ్డారు.'వీబీ జీ రామ్ జీ' పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.7,707.21 కోట్లు కేటాయించినందుకు పవన్ కల్యాణ్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు అందిన నిధుల్లో ఇది మూడో అత్యధిక కేటాయింపు అని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని పవన్ కల్యాణ్ తెలిపారు. తెలంగాణలో కూడా తమ పార్టీ పోటీ



చేయాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారని వెల్లడించారు. ఈ దేశంలో పౌరులు ఎవరైనా, ఎక్కడికైనా వెళ్లే స్వేచ్ఛ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఇంటర్వ్యూలో భాగంగా తెలంగాణపై తన భవిష్యత్ ప్రణాళికలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఉచిత పథకాల ప్రభావం, భాషా రాజకీయాలు, ఐటీ రంగంలో ఉద్యోగాల కల్పన వంటి అనేక అంశాలపై పవన్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్డీయే సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్న తరుణంలో ఆయన ఈ పాడ్‌కాస్ట్‌లో పాల్గొనడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

# గన్‌కు స్టీల్ ప్లాంట్ అనే పదం పలికే అర్హత కూడా లేదు:

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటన నేపథ్యంలో.. ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత ఆయనపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ అంశంపై గత ఐదేళ్లలో జగన్ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ ఘాటైన ఆరోపణలు చేశారు. అసలు జగన్‌మోహన్ రెడ్డికి "విశాఖ స్టీల్ ప్లాంట్" అనే పదం పలికే అర్హత కూడా లేదని హోంమంత్రి స్పష్టం చేశారు.వైకాపా ప్రభుత్వ హయాంలో విశాఖ స్టీల్ ప్లాంట్ భూములను రాజధాని అవసరాల కోసం వినియోగించుకోవాలని జగన్ భావించారని, ఈ విషయాన్ని ఒక సీనియర్ ఐఏఎస్ అధికారే స్వయంగా వెల్లడించారని అనిత పేర్కొన్నారు. "స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు సంవత్సరాల తరబడి ఆందోళనలు చేస్తుంటే.. జగన్ కనీసం ఒక్కరోజు కూడా ధర్నా ప్రాంగణానికి వెళ్లి వారికి మద్దతు తెలపలేదు. అప్పట్లో కార్మికులను విమానాశ్రయానికి పిలిపించుకుని మాట్లాడిన జగన్.. ఇప్పుడు కూడా కార్మిక సంఘాల నాయకులను తన వద్దకే పిలిపించుకుని రాజకీయం చేస్తున్నారు" అని హోంమంత్రి మండిపడ్డారు.ఒకప్పుడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్.. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కృషితో 99 శాతం ఉత్పత్తి సామర్థ్యంతో పనిచేసే స్థితికి చేరుకుందని వంగలపూడి అనిత వెల్లడించారు. కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందంటూ ఆమె పలు కీలక అంశాలను ప్రస్తావించారు. స్టీల్ ప్లాంట్ ప్రమాదాల్లో మరణించిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాల్లో ఒకరికి తొలిసారిగా 'శాశ్వత ఉద్యోగం' కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని కేంద్ర ఉక్కు మంత్రి హెచ్.డి. కుమారస్వామి తీసుకున్నారని తెలిపారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రస్తుతం రూ.60 లక్షల నుండి రూ.1 కోటి వరకు బీమా ప్రయోజనాలు అందుతున్నాయని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్కసారి కూడా కేంద్ర ఉక్కు మంత్రిని విశాఖకు తీసుకురాలేకపోయారని, కానీ ప్రస్తుత కేంద్ర మంత్రి కుమారస్వామి స్వయంగా ప్లాంట్‌లో తెల్లవారుజాము వరకు ఉండి పరిస్థితులను సమీక్షించారని అనిత గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ ప్రమాదంపై స్పందిస్తూ.. ఆ సంస్థ రూ.150 కోట్ల బీమా చెల్లించాల్సి ఉండగా, జగన్ ప్రభుత్వం కేవలం రూ.12 కోట్లు మాత్రమే కట్టించుకుని చేతులు దులుపుకుందని హోంమంత్రి ఆరోపించారు. అంతేకాకుండా, గంగవరం పోర్టులో ఏపీ ప్రభుత్వానికి రావాల్సిన 10.24 శాతం వాటాను కూడా గత వైసీపీ ప్రభుత్వమే వదులుకుందని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా కాపాడింది తమ కూటమి ప్రభుత్వమేనని, ప్లాంట్ పరిరక్షణ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వంగలపూడి అనిత స్పష్టం చేశారు.





## ప్రధాని మోడీ సుపరిపాలన 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పట్టణ బిజెపి నాయకులు దేవాలయంలో పూజలు అభిషేకాలు

బాపట్ల జిల్లా రేపల్లె టౌన్ జూన్ 10.
నరేంద్ర మోడీ భారత ప్రధానిగా వర్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా రేపల్లె భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని రైలుపేట లో గల స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించినట్లు పట్టణ అధ్యక్షులు వి శివరాం ప్రసాద్ తెలిపారు అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా మోడీ సొంతం చేసుకుంటూ పట్ల బిజెపి పట్టణ కమిటీ హర్ష శీ.వ్యక్తం చేసింది... భారతావనిలో ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా 4398 రోజులు ప్రధానిగా పనిచేయగా నరేంద్ర మోడీ ప్రధానిగా బుధవారంతో 4399 రోజులు పూర్తిచేసుకుని 12 సంవత్సరాలుగా భారత ప్రధానిగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సందర్భంగా పట్టణ బిజెపి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాగే దేశ ప్రజలకు సుపరిపాలన అందించాలని సంక్షేమ అభివృద్ధి ఈ ప్రాధాన్యత మరింతగా ఇవ్వాలని ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో దేశ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు ఎం సురేష్ కుమార్ బి వెంకటేశ్వరరావు సిహెచ్ కిషోర్ అన్నం సాయి వరప్రసాద్ పిన్ని సాంబశివరావు ఎం కృష్ణ ప్రసాద్ ఎం వరప్రసాద్
ఏ నాగ లీల... తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదాలు తగ్గించేలా చిత్తశుద్ధితో పనిచేయాలి

### -కలెక్టర్ వినోద్ కుమార్ ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల జిల్లా ఇన్చార్జి బాపట్ల రేపల్లె జూన్ 10
రహదారుల ప్రమాదాలు 20 శాతానికి తగ్గించేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ తెలిపారు రహదారి భద్రత జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్లో జరిగింది ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద సంరక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు గత నాలుగు నెలలలో జాతీయ రహదారులపై 116 ప్రమాదాలు నమోదు అయినట్లు ఎస్పీ తెలిపారు



## నందవరం టీడీపీ ఫీస్‌లో ఎస్ఐఆర్.వర్క్‌షాప్.సమావేశం నిర్వహణ

### -మండల టిడిపిఅధ్యక్షులు ఖాసిం వలి పాల్గొన్నారు

ఎమ్మిగనూరు జూన్ 10
నందవరంమండలకేంద్రంలోని తెలుగుదేశంపార్టీకార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కాసీంవలి, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ పుష్పావతి గార్ల ఆధ్వర్యంలో ాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ (ా×=) వర్క్‌షాప్ మరియు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల ధృవీకరణ విధానం, మైటీడీపీ (వీఎబూ) యాప్‌లో వివరాల నమోదు మరియు నవీకరణ అంశాలను వివరించారు. దీని ద్వారా ఓటరు జాబితాల్లో మరింత పారదర్శకత మరియు ఖచ్చితత్వం తీసుకురావచ్చని పేర్కొన్నారు. జూన్ 14వ తేదీ నుండి ఓటరు ధృవీకరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ఇ నాయకులు క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు, బూత్ లెవల్ ఏజెంట్లు బి ఎల్ ఏఎస్ .వార్డుగ్రామనాయకులు మరియు కుటుంబ సాధికార సారథులు పాల్గొన్నారు








## నేడు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

### చిన్నారులకు అక్షరాభ్యాసం పచ్చర్ల ఆంజనేయులు నాయుడు స్వామి

**ఓబుల దేవర**

మండల కేంద్రానికి సమీపంలో ఎం కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానం ఆవరణలో శ్రీ విద్యా గణపతిస్వామి సన్నిధిలో నేడు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి నల్లరాతి విగ్రహానికి ప్రతిష్టాపన, చిన్నారులకు అక్షరాభ్యాసం శుభకార్యాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రతి యేటా జూన్ మాసంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నేడు శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి నల్లరాతి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి అనంతరం సంప్రదాయం ప్రకారం చిన్నారులకు అక్షరాభ్యాసం శుభకార్యాలు నిర్వహించనున్నట్లు ఆయన ఈసందర్భంగా తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. చిన్నారులకు ఉచితంగా పలక బలపాలు అందించడంతోపాటు తీర్థ అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు



## బి ఎల్ ఓ లు . బి ఎల్ ఏలు సమన్వయంతో పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి-రేపల్లె ఆర్డిఓ బి శ్రీదేవి

రేపల్లె టౌన్ జూన్ 10 ప్రతినిధిఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలు అనుగుణంగా బూత్ స్థాయిలో బిఎల్వోలు బిఎల్ఏలు విధులు సక్రమంగా నిర్వహించాలని రేపల్లె ఆర్డీవో బి శ్రీదేవి అన్నారు బుధవారం రేపల్లె పట్టణ మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బూత్ లెవెల్ కమిటీ అధికారులు ఏజెంట్లతో స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ 20 26 కార్యక్రమం మ్యాపింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమం లక్ష్యాలు బూత్ స్థాయిలో చేపట్టవలసిన చర్యలు ఓటరు జాబితాకు సంబంధించి బిఎల్ఓ లు నిర్వర్తించవలసిన విధులను సక్రమంగా నిర్వహించాలని ఆమె వివరించారు మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక ప్రకారం బిఎల్వోలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు అలాగే ఇంటింటి సర్వే అర్హులైన ఓటర్ల నమోదు నమోదు వివరాల ధ్రువీకరణ తదితరంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు ఈ



కార్యక్రమంలో సూపర్వైజర్లు బిఎల్వోలు సంబంధిత అధికారులు పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

:-ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన ఎన్ బి కే ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు అడ్వకేట్ సురేష్ కుమార్

:- ఎన్ బి కే ఫాన్స్ సింగం శ్రీను వాసులు, నాయకులు పల్లె పవన్, ఈరమ్మ ల ఆధ్వర్యంలో శారద వృద్ధాశ్రమంలో అన్నదానం

పత్తికొండ జూన్ 10,
వెండితెర "లెజెండ్ " నటసింహ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు బుధవారం పత్తికొండలో ఘనంగా జరిగాయి. బాలయ్య జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక శారద వృధాశ్రమంలో ఎన్.బి.కె ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు సింగం శ్రీనివాసులు, నాయకులు పల్లె పవన్ కుమార్, మహిళా నాయకురాలు ఈరమ్మల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ బి కే ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు అడ్వకేట్ సురేష్ కుమార్ మాట్లాడారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ .. సినీ హీరో నందమూరి బాలకృష్ణ అతి చిన్న వయసులోనే సినీ రంగంలోకి ప్రవేశించి చరిత్ర సృష్టించాడన్నారు. అలాగే తన తండ్రి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మరియు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు ఆశయాలతో ఆయన అడుగుజాడలతో



రాజకీయ ప్రవేశం చూసి హిందూపూర్ నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. ఇటు నటన రంగంలోనూ అటు రాజకీయ రంగంలోనూ తనదైన ముద్ర వేసి ముందుకు సాగడం బాలకృష్ణ కే దక్కుతుందన్నారు. కేవలం సినీ మరియు రాజకీయ రంగాల్లోనే కాక సేవా రంగంలో కూడా బాలయ్య బాబు ముందు ఉంటాడన్నారు. అందులో భాగంగా హైదరాబాదులోని తన తల్లి పేరుతో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని ప్రస్తుత రాష్ట్ర రాజధాని అమరావతిలో కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారున్నారు. 65 ఏళ్ళు పూర్తి



చేసుకున్న 66వ జన్మదినం జరుపుకుంటున్న బాలకృష్ణకు ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం వృద్ధులకు స్వయంగా తమ చేతులతో వడ్డించి బాలయ్య బాబు చేస్తున్న పలు అభివృద్ధి పనులపై వివరించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య బాబు అభిమానులు రాజా జయచంద్ర, పల్లె రమణ, చంద్రశేఖర్ గౌడ్, భాషా పతి, మీరా హుస్సేన్, రంగస్వామి, రామాంజనేయులు, కర్ణం రంగస్వామి, కరణం చంద్రన్న, గోరంట్ల తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అరాచక పాలన కు స్వస్తి చెప్పాలి

**వెన్నుపోటుకు రెండేళ్లు కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరగాలి వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి**

ఎమ్మిగనూరు, జూన్ 09 :
ఎమ్మిగనూరు పట్టణంలో విశాల గార్డెన్స్‌లో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి
ఆధ్వర్యంలోనిర్వహించారు.అనంతరం, చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తైన సందర్భంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డినియోజకవర్గ పరిశీలకులు తెర్నీకల్ సురేంద్ర రెడ్డి మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నల్ల బెలూన్లను ఆకాశంలోకి ఎగురవేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రజల ఆశలను, విశ్వాసాలను వమ్ము చేసిన పాలనకు ఇది ప్రతీకాత్మక నిరసన అని నాయకులు పేర్కొన్నారు.
ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి మోసపూరిత హామీలు, నిరంకుశ నిర్ణయాలతో ముందుకు సాగుతున్న ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని నాయకులు హెచ్చరించారు.
ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎల్ఈడీ ప్రదర్శన ద్వారా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత రాష్ట్రంలో చోటుచేసుకున్న పలు పరిణామాలను ఎర్రకోట రాజీవ్ రెడ్డి ప్రజలకు, నాయకులకువివరించారు.ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యం, నిరుద్యోగ సమస్యలు, రైతుల కష్టాలు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలు, అక్రమ ఇసుక దందాలు, భూ ఆక్రమణలు, అక్రమ కేసులు, వైద్య, విద్యా రంగాల నిర్లక్ష్యం వంటి పలు అంశాలను ఎల్ఈడీ ప్రదర్శన ద్వారా నాయకులు, కార్యకర్తలకు క్షుణ్ణంగా వివరించారు.
అనంతరం ఎర్రకోట రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో గత రెండేళ్లుగా ప్రజావ్యతిరేక, అరాచక పాలన కొనసాగుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ, అసలు సమస్యలపై చర్చ జరగకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారుమెగా డీఎస్సీనియామకాలలో జరిగిన అవకతవకలను వైఎస్సార్సీపీ ఆధారాలతో సహా ప్రజల ముందుకు



తీసుకొచ్చినా ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. దీనిపై సమాధానం చెప్పాల్సిన వారు ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారనిఆరోపించారుమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని, ప్రతి నెలా వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లో ఆర్థిక సహాయం అందించారని గుర్తు చేశారు.ప్రస్తుతం ఆ సంక్షేమ విధానాలు పూర్తిగా నిలిచిపోయాయని, పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రఇబ్బందులుఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారుడ్వాక్రా మహిళలకు గత ప్రభుత్వ హయాంలో లభించిన ప్రోత్సాహం, బ్యాంకు రుణాల సౌకర్యం ప్రస్తుతం కనిపించడం లేదని, మహిళా సంఘాలు ఆర్థిక ఇబ్బందుల్లోకూరుకుపోయాయని అన్నారు. అలాగే ఆరోగ్యం, విద్య రంగాల్లో ప్రభుత్వ సహకారం తగ్గిపోవడంతో పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు.ప్రభుత్వం ప్రకటిస్తున్న సూపర్ సిక్స్.హామీలు ప్రజల జీవితాల్లో ఎక్కడా కనిపించడం లేదని, కేవలం ప్రచారానికేపరిమితమయ్యాయనివిమర్శించారు.వైఎస్సార్సీపీపై, ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతూ ప్రజల అసలు సమస్యలను మరుగున పడేసే ప్రయత్నం జరుగుతోందనిఆరోపించారు..రాష్ట్రంలో కోటి 47 లక్షల కుటుంబాలు ప్రభుత్వవిధానాలవల్లనష్టపోయాయని పేర్కొంటూ, వారి తరఫున పోరాడటం వైఎస్సార్సీపీ బాధ్యతగా భావిస్తోందన్నారు. ప్రజలకు నిజాలు తెలియజేయడం కోసం మేధావులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో చర్చలు నిర్వహిస్తున్నామని చెప్పారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలను బలోపేతం చేసిన ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనని, ప్రస్తుతం వాటి అమలుపై కూడా అనిశ్చితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.చంద్రబాబు పాలన రెండేళ్లలో రాష్ట్రం ఎదుర్కొంటున్న పరిస్థితులపై ప్రజలులోతుగాఆలోచించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో స్వయంగా పరిశీలించాలని ఎర్రకోట రాజీవ్.రెడ్డిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



TGTEL/25/A3190
నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక
గురువారం 11 జూన్ 2026

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాకొనసాగించాలి- కె.వి.పి.ఎస్

## -జస్టిస్ బాలకృష్ణన్ జాతీయ కమిషన్ చైర్మన్.కి నివేదిక అందజేసిన కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ




ఎమ్మిగనూరు10
కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దళిత క్రైస్తవుల సమస్యలపై రూపొందించిన నివేదికను ఢిల్లీలో జస్టిస్ బాలకృష్ణ జాతీయ కమిషన్ కు నివేదిక అందజేసినట్లు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ దేవసాయశీ తెలిపారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున ఎమ్మిగనూరు కెవిపిఎస్ తాలూకా కార్యాలయం నందు బాలకృష్ణ కి అందజేసిన నివేదిక ప్రతులను విడుదల చేశారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవసాయం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి దళిత క్రైస్తవుల జీవన పరిస్థితులను వారు అనుభవిస్తున్న వివక్షను వారుఎదుర్కొంటున్నటువంటి అంటరానితనాన్ని అధ్యయనం చేసి నివేదికలో 18 అధ్యాయాలుగా రూపొందించి దళిత క్రైస్తవుల్ని ఎస్సి హోదాతో కొనసాగించడానికి గల కారణాలను నివేదికలో పొందుపరిచినట్లు తెలిపారు. అనంతరం కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న మాట్లాడుతూ దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలోకొనసాగించాలనిరాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 25 లను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. దళితుల మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర విలువ వెంటనే రద్దు చేయాలని భారతదేశంలో దళిత క్రైస్తవుల సామాజిక ఆర్థిక రాజకీయ మరియు మానవ హక్కుల పరిస్థితిని రాజ్యాంగ న్యాయపరమైన దృక్కోణాల నుండి విశ్లేషించి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పన అవసరాన్ని సమగ్రంగా ప్రతిపాదించాలని యొక్క ఉద్దేశమని వారు అన్నారుమతం మారడం తర్వాత దళితుల సామాజిక స్థితి మారుతుందా అంటే లేదు కులవివక్ష ఇప్పటికే కొనసాగుతుందా అంటే వాస్తవమే అని కులవ్యక్ష ఇప్పటికి కొనసాగుతున్నదని 1950 రాష్ట్రపతి వల్ల దళిత క్రైస్తవులు ఏ హక్కులను కోల్పోయారు అని ప్రశ్నించుకుంటే ఈఉత్తర్వులు రాజ్యాంగంలోనే ఆర్టికల్ 14 15 25 లకు విరుద్ధంగా ఉండటమే కాకుండా అమాన వీయమైన, అమానుషమైన పద్ధతిలో నేటికీ అంటరానితనమును పాటిస్తున్న హిందూమతంలో కొనసాగమని బలవంతంగా రుద్దడంగాభావిస్తున్నామన్నారు దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేంత వరకు గల్లి నుంచి ఢిల్లీదాకాపోరాటాలకు సన్నద్ధం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దరసం వ్యవస్థాపక అధ్యక్షులు అరేకంటి భాస్కర్, ఉపాధ్యాయులు ప్రసాద్ చర్మకారుల సంఘం జిల్లా కార్యదర్శి సుమాల అంతోని, కెవిపిఎస్ నాయకులు సుమాల రాజు, గుడేకల్ ఆనంద్, కలుగొట్ల రంగన్న, గుంటప్ప, చీరాల దొడ్డి లక్ష్మన్న, గంగన్న, సోగనూరు రాముడు, ఎస్ఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కలగొట్ల రాము తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లు పరిశీలనపై ప్రత్యేక ద్రుష్టి పెట్టాలి.

## ఓటర్ల జాబితా సవరణపై బీఎల్ ఏలకు అవగాహన తప్పనిసరి.

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..

**ఆలమూరు, మండల**
అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు కోల్పోకుండా చూడాలని,ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) పై బిఎల్ఏలకు అవగాహన తప్పనిసరని, బీఎల్ఏలు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. బుధవారం సాయంత్రం ఆలమూరు మండలంలో కొత్తూరు సెంటర్ ఎస్ జె ఆర్ కళ్యాణ మండపంలో మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరావు అధ్యర్యంలో కార్యకర్తలతో సర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ"సర్" అనేది ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశమన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రధానంగా బూత్ లెవెల్ ఏజెంట్లు అవగాహన పెంచుకోవాలన్నారు.అర్హులైన ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని కోరారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జులు, కో ఇన్చార్జిలు,యూనిట్ ఇంచార్జిలు, యూనిట్ కో ఇన్చార్జిలు,బూత్ లెవెల్ ఏజెంట్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కడప క్రికెట్ టోర్నీలో ఆల్‌రౌండ్ ప్రతిభ కనబరిచిన అడబాల

**ఆలమూరు, మండల**
ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన అడబాల శ్రీ రామకృష్ణ ఆల్ రౌండ్ చాంపియన్ గా నిలిచారు. కడపలో ఈనెల 4న ప్రారంభమైన ఈ టోర్నమెంట్ కు రాష్ట్ర వ్యాప్తంగా 40 జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన ఫైనల్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి రాజమండ్రి జట్టు– విశాఖ జట్టు తలబడ్డాయి. చివరికి రాజమండ్రి జట్టు విజయం సాధించింది. అడబాల బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి మొదటి టీమ్ పై మాన్ అఫ్ ది మ్యాచ్ బహుమతిని అందుకున్నారు. ఈ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉన్న రాజమహేంద్రవరం విద్యుత్ శాఖ ఎస్సీ తిలక్ కుమార్ ప్రోత్సాహంతో ఈ జట్టు విజేతగా నిలిచింది. ప్రస్తుతం కడియం మండలం దుళ్ల విద్యుత్ లైన్ మెన్ గా పనిచేస్తున్న అడబాల జట్టు విజయానికి కీలక పాత్ర పోషించడంపై తిలక్ కుమార్ తో పాటు కెప్టెన్ బల్లి వాసు టీం ప్లేయర్స్ పలువురు విద్యుత్ శాఖ అధికారులు అభినందించారు. ఇదిలా ఉండగా ఈ జట్టు ఇప్పటి వరకు తొమ్మిది సార్లు చాంపియన్ గా నిలిచి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.ఇప్పటి వరకూ రాష్ట్రంలో ఏ జట్టూ ఇన్ని సార్లు టోర్నమెంట్ విజేతగా లేక పోవడం విశేషం.

# చీకటి పాలన అంతమై రెండేళ్ళు

## - డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



శ్రీకాళహస్తి.
భారత రాజ్యాంగం ప్రసాదించిన అపురూపమైన స్వేచ్ఛా స్వాంతంత్ర్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి దూరం చేసి, పరదాల చాటున నల్ల జీవోల పాలన అందిస్తూ, ప్రశ్నించిన ప్రజాస్వామ్య వాదులపై అక్రమ కేసులతో విరుచుకుపడిన మరియు ఆర్థిక విధ్వంసానికి పర్యాయపదంగా నిలిచిన వైసిపి అధినేత జగన్ రెడ్డి యొక్క చీకటి పాలన అంతమై, రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభమై రెండేళ్ళు పూర్తి అయ్యిందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు హర్షం వ్యక్తం చేశారు.
అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన జగన్ రెడ్డి... ఎన్డీయే కూటమి నడుపుతున్న ప్రజా ప్రభుత్వం పైన చౌకబారు విమర్శలు చేయడమే కాక, వారి చీకటి పాలనకు గుర్తుగా నిలిచిన నల్ల రంగు రాజకీయాలు చేస్తూ దానవులకు ప్రతిరూపంగా నిలుస్తున్నారని ఆరోపించారు.
పరీక్షలు అంటే తెలీని వ్యక్తులు, రిజర్వేషన్లంటే తెలీని వాళ్లు డీఎస్సీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న గొడ్డలి పార్టీ... నేరాలు చేసి ఎదుటి వాళ్లపై నెట్టడంలో వైసిపి వారిది ప్రత్యేక శైలి.ప్రజలు తనకిచ్చిన పాలనాధికార అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ అటు ప్రజలను,ఇటు ప్రభుత్వ సంపదను దోచుకోవడానికి కొత్తకొత్త ఎత్తుగడలు వేసి రోజుకో దోపిడీ, నెలకో కుంభకోణం చేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న వైసిపి....అసలైన ద్రోహి, వెన్నుపోటు దారు అని ఆరోపించారు.
ప్రజాస్వామ్యాన్ని గెలిపించడానికి 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో ప్రజలంతా ఏకమై ఉప్పెనలా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి, భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా 94% స్ట్రైక్ రేట్ తో 175 కు గాను 164 స్థానాలలో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించుకొని, ప్రజాస్వామ్యయుత ప్రజా ప్రభుత్వాన్ని సాధించుకొని రెండేళ్ళుగా అరాచక వైసిపి లేని స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం జీవిస్తోందని గుర్తు చేశారు.
భారతదేశ చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రానికి రానంతగా ఇరవై లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడం చూసి ఓర్చుకోలేక వైసిపి సైకో బృందాలు పరిశ్రమల స్థాపనకు అడుగడుగునా అడ్డుతగులుతూ,యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసి,యువ శక్తిని నిర్వీర్యం చేయాలని చూస్తున్న జగన్ రెడ్డికి రాష్ట్ర యువత గత ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పినా కూడా ఇంకా బుద్ధిలో మార్పు రాలేదని ఆరోపించారు.
ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు గంగనపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు

# లేపాక్షిలో ఘనంగా ఎమ్మెల్యే బాలకృష్ణ జన్మదిన వేడుకలు

## -టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ - సంబరాలు

**లేపాక్షి మండలం** లేపాక్షి మండల కేంద్రంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారి పుట్టినరోజు వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. టీడీపీ మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కేక్ కటింగ్ చేశారు.ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బాలకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టీడీపీ జెండాలు, తోరణాలతో ప్రాంగణం పసుపుమయమైంది. బాలకృష్ణ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింతగా రాణించాలని కార్యకర్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూమన కుటుంబానికి రోజులు దగ్గర పడ్డాయి...

**భూమన బాధితులు త్వరలో రోడ్డు మీదకి రావడం ఖాయం ...**
**శాప్ ఛైర్మన్ రవి నాయుడు..**
**తిరుపతి కి శాపంగా మారిన భూమన కుటుంబం... టీడీపీ సీనియర్ నేత జేబి. శ్రీనివాస్...**

తిరుపతి, మే 10 : తిరుమల, తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ ల అరాచకాలు, పాపాలు రోజురోజుకు ఎక్కువ అయిపోతున్నాయని, వారి పాపాలు పండే రోజులు దగ్గరపడ్డాయని శాప్ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి అనిమిని రవి నాయుడు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్, ఆ పార్టీ నాయకులతో కలిసి శాప్ చైర్మన్ రవి నాయుడు మీడియాతో మాట్లాడారు. భూమన కుటుంబ దౌర్జన్యాలకు, భూ ఆక్రమణలకు మోసపోయిన బాధితులంతా త్వరలో రోడ్డుమీదకు రావడం ఖాయమన్నారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి స్థలాలను, భూములను దౌర్జన్యంగా లాక్కోవడం భూమన కుటుంబానికి మొదటి నుంచి అలవాటేనని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి నీచమైన చరిత్ర తిరుపతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలిసిందేనని, ఆయన నీతి మాటలు మాట్లాడడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తిరుపతి నియోజకవర్గంలో ఉన్న రెండు బలమైన సామాజిక వర్గాలను అణచివేయాలని మొదటి నుంచి కరుణాకర్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కరుణాకర్ రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, కూటమి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రవి నాయుడు హెచ్చరించారు. అనంతరం టిడిపి రాష్ట్ర సీనియర్ నేత జేబీ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమన అభినయ్ రెడ్డి డిప్యూటీ మేయర్ గా ఉన్న సమయంలో నగరపాలక సంస్థ టి డి ఆర్ బాండ్ల పేరిట వందల కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఇటీవల విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులే తేల్చి చెప్పారన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రానికి భూమన కుటుంబం శాపంలా తయారైందని ఆరోపించారు. తిరుపతి నగరం అంటే శ్రీ వెంకటేశ్వర స్వామి గుర్తుకు వస్తుందని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి అంటే దొంగ ఓట్లు, గంజాయి, వందల కోట్ల టిడిఆర్ బాండ్ల కుంభకోణం,లకు నిలయంగా మార్చేశారని పేర్కొన్నారు. భూమన కరుణాకర్ రెడ్డిని నమ్ముకున్న అధికారులు నేడు చట్టం ముందు దోషులుగా నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తిరుపతి నియోజకవర్గాన్ని ఏదో ఉద్ధరింప చేస్తారని తండ్రి, కొడుకు చంకలు గుద్దుకుంటూ మురిసిపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాములో వాళ్ళిద్దరూ చేసిన అరాచకాలు, అన్యాయాలు దౌర్జన్యాలు భూ ఆక్రమణలకు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో 63 వేల ఓట్ల తేడాతో ప్రజలే ఓడించారని గుర్తు చేశారు. జగన్ రెడ్డి తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచారని, సొంత బాబాయ్ గొడ్డలిపోటుకు గురైన విషయం రెండు రాష్ట్రాల ప్రజలందరికీ తెలుసునన్నారు. అలాంటి పార్టీలో ఉన్న కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ్ లకు వెన్నుపోటు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తిరుపతిలో భూమన కుటుంబాన్ని నమ్ముకుని ఆస్తులు అమ్ముకున్న వాళ్ళకి వారిద్దరూ పొడిచిన వెన్నుపోటు అందరికీ తెలిసిందే అన్నారు. కరుణాకర్ రెడ్డి ఒక డ్రామా కంపెనీ నడుపుతున్నాడని, ఇంట్లోనే సెట్టింగులు వేసి డ్రామా ఆర్టిస్టులతో భూమన కుటుంబం ఆడే నాటకాలు తిరుపతి జనం ఎప్పటికీ నమ్మే పరిస్థితులలో లేరన్నారు. భూమన కరుణాకర్ రెడ్డి అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే తిరుపతి నగర ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో శ్రీ తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసుదేవ్, మాచర్ల రఘురాం, తెలుగు యువత నేత రంజిత్ నాయుడు పాల్గొన్నారు.



# సేవే లక్ష్యంగా... పుట్టినరోజును అనాధలు, దృష్టిలోపం ఉన్న చిన్నారులతో జరుపుకున్న కల్పనా అసోసియేట్స్ ఎండీ వి. జగదీశ్వరా చారి“







**హైదరాబాద్ ):** కల్పనా అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వి. జగదీశ్వరా చారి గారి జన్మదిన వేడుకలు ఈరోజు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. పుట్టినరోజు వేడుకలను కేవలం సంబరాలకు పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా అనాధ పిల్లలు, దృష్టిలోపం ఉన్న విద్యార్థుల మధ్య నిర్వహించిన సేవా కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అనాధ పిల్లలకు మరియు దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, విద్యా సామగ్రిని పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్వహించారు. వందలాది మంది చిన్నారులు ఈ సేవా కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ శ్రీ జగదీష్ గౌడ్ టీఆర్ఎస్ నాయకులు చిన్న యాదవ్ గారు, మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు భారీ సంఖ్యలో హాజరై జగదీశ్వరా చారి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సమాజ సేవ పట్ల ప్రత్యేకమైన నిబద్ధత కలిగిన జగదీశ్వరా చారి ప్రతి సంవత్సరం తన పుట్టినరోజును సేవా కార్యక్రమాల మధ్యనే జరుపుకోవడం విశేషం. అనాధ పిల్లలకు విద్యా సహాయం, పేదలకు అన్నదానం, అవసరమైన వారికి ఆర్థిక మరియు సామాజిక సహకారం అందించడం వంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అంతేకాకుండా ప్రతి ఏడాది బోనాల ఉత్సవాలను కూడా అత్యంత వైభవంగా నిర్వహిస్తూ సంప్రదాయాలకు, సంస్కృతికి తనవంతు సేవ అందిస్తున్నారు. ప్రజలతో మమేకమై, సేవా కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు పొందిన జగదీశ్వర చారి గారి సేవా స్పూర్తిని పలువురు ప్రముఖులు కొనియాడారు.

జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను చాటిచెప్పేలా ఉండటంతో కార్యక్రమానికి హాజరైన వారందరూ జగదీశ్వర చారి గారిని అభినందించి, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు

నేటి కాలంలో చాలామంది తమ పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకుంటారు. కానీ కల్పనా అసోసియేట్స్ ఎండీ శ్రీ వి. జగదీశ్వర చారి మాత్రం తన జన్మదినాన్ని అనాధ పిల్లలు, దృష్టిలోపం ఉన్న చిన్నారుల మధ్య జరుపుకోవడం ద్వారా తన గొప్ప మనసును మరోసారి చాటిచెప్పారు.

పిల్లల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే తనకు నిజమైన పుట్టినరోజు ఆనందమనే భావనతో స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం. సమాజంలో ఎంతోమంది పుట్టినరోజులు చేసుకుంటారు, కానీ అవసరంలో ఉన్నవారికి అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపే వారు చాలా అరుదు.

ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలను తన జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహిస్తూ, అనాధ పిల్లలు, పేద కుటుంబాలు, దివ్యాంగులకు సహాయం చేయడం జగదీశ్వర్ ఆచారి గారి ప్రత్యేకత. అలాంటి సేవామూర్తికి ఎన్ని కృతజ్ఞతలు తెలిపినా తక్కువే. ఆయన సేవా స్పూర్తి మరెందరికో ఆదర్శంగా నిలవాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఇవ్వాలని అందరూ ఆకాంక్షించారు.




## యర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంలో మండల స్థాయిలో SIR అవగాహన కార్యక్రమం

**ఎర్రగొండపాలెం మండల**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ బూత్, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ూ×= ద్వారా ఓటర్ల జాబితాలో అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా దీూా లు బాధ్యత వహించాలని, అలాగే ప్రజలకు పార్టీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ -01 మంత్రు నాయక్ ,క్లస్టర్ ఇంచార్జ్ -02 షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్) క్లస్టర్ ఇంచార్జ్ -03 సత్యనారాయణ గౌడ్ మరియు యూనిట్, బూత్ ఇంచార్జ్ లు ముఖ్య నాయకులు గొల్ల సుబ్బారావు పోక వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో చేర్పించండి...

### -సామాజిక వేత్త డాక్టర్ మంజుల సాగంటి

హైదరాబాద్



ఎన్నో మౌలిక సదుపాయాలున్న ప్రభుత్వ బడుల్లో పిల్లల్ని చేర్పించి నాణ్యమైన విద్యను వారికి అందించాలని సామాజిక వేత్త డాక్టర్ మంజుల సాగంటి తల్లిదండ్రులని కోరారు..


అత్యాధునిక డిజిటల్ తరగతి గదులు, ప్రయోగ శాలలు, లైబ్రరీలు, ఆటస్థలాలు వంటి మౌలిక వసతులు, ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం లో బోధన, ఉచిత పాఠ్య పుస్తకాలు, పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, యూనిఫామ్ వంటి సంక్షేమ పథకాలు, కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఉన్నత ప్రమాణాలతో అర్హత అనుభవం కలిగి, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా విద్యను అభ్యసించే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు భవిషత్తు లో ఉన్నత విద్య అవకాశాల్లో , ఉద్యోగ అవకాశాల్లో అధిక ప్రయోజనం ఉంటుందని ఆమె అన్నారు.



# ఘనంగా కంఠారెడ్డి జన్మదిన వేడుకలు..

**పాపన్నపేట, మండలం**

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి 59వ జన్మదిన వేడుకలు ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గ మాత ఆలయం వద్ద ఘనంగా జరిగాయి. తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, శ్రేయోభిలాషుల మధ్య జరిగిన ఈ వేడుకలలో భాగంగా మొదట కుటుంబ సభ్యులు వన దుర్గ మాతకు బోనాలు సమర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన బర్త్డే వేడుకల్లో తిరుపతి రెడ్డి కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు ఆయనకు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ, ఎలాంటి పదవులు లేకున్నా నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటున్నానని, పదవులు ఉన్నా లేకున్నా మెదక్ విడిచి వెళ్ళనని, తన కుటుంబమంతా సెటిల్ అయ్యి ఉందని, తనకు డబ్బుపై వ్యామోహం లేదని, మెదక్ నియోజకవర్గ ప్రజలకు నా జీవితం అంకితం చేస్తున్నానని అన్నారు. రాబోయే రెండేళ్ల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి తమ కుటుంబమంతా ప్రజాక్షేత్రంలో పనిచేస్తుందని వెల్లడించారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన భయపడేది లేదని, కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని, ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటానని ఈ సందర్భంగా ఆయన అధికార పార్టీ నాయకులకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల నుంచి దాదాపు 7000 మంది అభిమానులు తరలివచ్చారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. ఈ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్ మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉన్న తిరుపతిరెడ్డి కి మంచి భవిష్యత్తు ఉందని, పార్టీ తిరుపతిరెడ్డి సేవలను గుర్తిస్తుందని కొనియాడారు. పద్మాదేవేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొని తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సుప్రభాత్ రావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్, వివిధ మండలం నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, వివిధ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.





## .నాగారం డివిజన్ లో రూ. 55 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ప్రారంభం

**కీసర : (**

జూన్ 10. నాగారం మండలం ఘట్కేసర్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ ఎలిఫెంట్ ఎంక్లేవ్ లో రూ. 55 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు తోటకూర అజయ్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంబాల రమేష్, జీవన్ రెడ్డి, పరవత్ రెడ్డి, మంచాల ప్రవీణ్, మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు...

### పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ పూజలు...

**కీసర : (**

జూన్ 10. కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఈ అభిషేక కార్యక్రమాలలో మల్కాజ్గిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు పాల్గొని ఘనంగా పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యధిక రోజులు పరిపాలించినటువంటి ఘనత నరేంద్ర మోడీ కి దక్కిందని ఎంపీ ఈటెల రాజేందర్ కొనియాడారు. ఇంకా ముందు ఆయన ఎక్కువ రోజులు పరిపాలించాలని అదేవిధంగా ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, ఇది నాగారం కీసర మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్, తిరుమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య

**పాపన్నపేట,**



కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం మండల పరిధిలోని పొడ్చెన్ పల్లి గిరిజన తాండ లో చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. పొడ్చెన్ పల్లి గ్రామానికి చెందిన కేతావత్ శ్రీను నాయక్ (28) ఓ ప్రయివేటు పెట్రోల్ పంపులో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన కేతావత్ నిఖిత తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేయగా సంసారం సపిగా సాగి ఇరువురు మగ సంతానం కావడం తో ఆర్థిక ఇబ్బందులతో తరుచు భార్య, భర్తల మధ్య గొడవ జరుగుతుండేదని. మంగళవారం మృతుడు విధులు ముగించుకొని ఇంటికి రాగ భార్య తో గొడవ జరుగడం తో ఈ విషయమై మృతుడు గ్రామ పెద్దల వద్ద చెప్పడం తో గ్రామ పెద్దలు ఇరువురిని పిలిపించి. నచ్చజేప్పి పంపించి వేశారు. అయితే సాయంత్రం మళ్ళీ భార్య, భర్తల మధ్య గొడవ చోటుచేదుకోవడం తో తీవ్ర మనోవేదనకు గురైన మృతుడు చస్తేనే సమస్యకు పరిష్కారం అంటు ఇంటి నుండి బయటకు వెళ్ళి తమ వ్యవసాయ క్షేత్రం లో ఉన్న చెట్టుకు ఊరి వేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టి వ్యవసాయ క్షేత్రం లో చెట్టుకు ఊరి వేసుకున్న మృతుణ్ణి గుర్తించి వెంటనే కిందకు దింపి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతిచేందున్నట్లు ధ్రువీకరించడం తో మృతుడి తల్లి దేవ్లీ పాపన్నపేట పోలీసుల కు పిర్యాదు చేయడం తో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని కుటింబికులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి తల్లి దేవ్లీ, భార్య నిఖిత, ఇరువురు కుమారులు ఉన్నారు.

## వేమూరి అభిరామేశ్వరరావు పాఠశాలలో కొనసాగిన స్వచ్ భారత్

**నాగార్జునసాగర్,రిపోర్టర్**

నాగార్జున సాగర్ నందికొండ మున్సిపాలిటీ, నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో బుధవారం నాగార్జునసాగర్ యూనిట్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని వేమూరి అభిరామేశ్వరరావు ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పిఎఫ్ నాగార్జునసాగర్ యూనిట్ అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్-99 కార్యక్రమంలో భాగంగా ఎస్పిఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావు ఆదేశాల మేరకు ఈ పాఠశాల ఆవరణలో చెత్తను,వృధా ప్లాస్టిక్ ను ఏరివేసి స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లుగా తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు,దాని పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా వుండే విధంగా బాధ్యతగా వుండాలని పర్యావరణ పరిరక్షణతో పాటు,జీవన మనుగడకు దోహదం చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డ్యాం ఎస్పిఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్ఐలు రఘు,వెంకటేశ్వర్లు,ఏఎస్ఐ లు పుల్లయ్య, రవీందర్,యూసుఫ్ లు జెన్కో,సాగర్ డ్యాం ఎస్పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy- 500070. Telangana State, and Published from 17-10-25, Plot No. · H.No. 4-136/12, Tukkyamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 9866334557, 9100900931,7989151815